విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 29, ఆగస్టు -2025 4 పేజీలు



జలదంకిలో సేద్యపు ఎడ్ల బండ లాగుడు పోటీలు

విశాలాంధ్ర - జలదంకి : మండల కేంద్రమైన జలదంకిలోని శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి ఆలయంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఉత్సవ కమిటీ శివాలయం యూత్ ఆధ్వర్యంలో ఎడ్లు బండ లాగుడు పోటీలను నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి పోటీలను ప్రారంభించారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఎంతో ఉత్సాహంతో 15 జతలు ఎడ్లు పోటీలలో పాల్గొన్నాయి.ఈ పోటీలలో కొట్టే పాలెంకు చెందిన ఎడ్లు మొదటి స్థానంలో వేలమూరి బ్రదర్స్ రూ.25వేలు , గోగులపల్లి చెందిన ఎడ్లు రెండవ స్థానంలో దండా బ్రదర్స్ రూ.20 వేలు, గొల్లపల్లి శీను మూడో స్థానంలో పులిగుంట మహేందర్ రెడ్డి రూ.15 వేలు అందజేశారు. నాలుగు ఐదవ బహుమతులుగా 10వేలు, 5వేలు అందజేశారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయకుంటే మరో విద్యుత్ ఉద్యమం : వామపక్ష నేతల హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విద్యుత్ పోరాట కమిటీ, వామపక్షాల ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా, నెల్లూరు నగరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. మాజీ యం.ఎల్. సి విఠపు బాలసుబ్రమణ్యం ఈ ప్రతిజ్ఞ అందరితో చేయించాడు, అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, ప్రపంచ బ్యాంక్ సంస్కరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి అన్నారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి కాల్పులు జరపడంతో ఈ పోరాటంలో అమరులైనా కామ్రేడ్ రామ కృష్ణ, , బాల స్వామి, విష్ణు వర్ధన్ రెడ్డి లు ప్రాణాలు కోల్పోయారు అన్నారు.ఈ దుర్ఘటన జరిగి 25 ఏళ్ళు అయిందన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల శాయి మాట్లాడుతూ,విద్యుత్ చార్జీలు తగ్గించాలని, గత 25 సంవత్సరముల క్రితం బషీర్బాగ్ నందు జరిగిన విద్యుత్ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో అమరులైన వారి త్యాగానికి గుర్తుగా నేడు విద్యుత్ అమరుల దినోత్సవం సందర్భంగా, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 25 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు, అధికార బలంతో ఆనాడు విద్యుత్ పోరాటంలో పాల్గొన్న వారి మీద లాఠీ ఛార్జ్ చేయించి, గుర్రాలతో తొక్కించి, కర్కశంగా పోలీసులను ఉద్యమకారుల మీద ఉసిగొల్పడం జరిగింది. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వ పెద్దల ఆశీర్వాదం కోసం, వారు తీసుకువచ్చినటువంటి నూతన విద్యుత్ స్మార్ట్ మీటర్ల విధానాన్ని బలపరుస్తూ, బలవంతంగా ప్రజల ఇళ్లల్లో విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారు. గత ప్రభుత్వం జగన్ హయాంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించినటువంటి చంద్రబాబు నాయుడు, లోకేష్ లు నేడు అదే విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ద్వారా సామాన్య ప్రజలకు,పేద ప్రజలకు మధ్యతరగతి వ్యాపారస్తులకు, విద్యుత్ వినియోగదారులు అందరికీ కూడా ఈ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ద్వారా ఉపయోగాలు ఉంటాయని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. అదానికి లబ్ధి చేకూర్చే ఈ కార్యక్రమం ముమ్మాటికి ప్రజల మీద అధిక భారం పడటమే, కనుక ఈ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ, బషీర్బాగ్ కాల్పుల్లో అమరులైన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఈ రోజు రాష్ట్ర వ్యాపితంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ విద్యుత్ స్మార్ట్ మీటర్ల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకుండా, ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయకుండా ఉండాలని,

2 లో

విద్యుత్తు కోతలను ముందుగా తెలపండి

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పారిశ్రామికవాడలు,ఇండస్ట్రియల్ పార్కుల వద్ద విద్యుత్ కోతలు విధించునప్పుడు పరిశ్రమల వారికి ముందస్తు సమాచారం సంబంధిత విద్యుత్ శాఖ తప్పకుండా ఇవ్వాలని పారిశ్రామిక నష్టం జరగకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మీటింగ్ జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ డెస్క్ పోర్టల్ కింద 2723 దరఖాస్తులు రాగా అందులో 2432 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని 21దరఖాస్తులు తిరస్కరించగా 270 దరఖాస్తులుపెండింగ్లోఉన్నాయనితెలిపారు. రిజెక్ట్ అయిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత శాఖలు తగు వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. పెండింగ్ అప్లికేషన్ ఎక్కువగా ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు లీగల్ మెట్రాలజీ శాఖలు వాటిని మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మెగా ప్రాజెక్టుల ద్వారా 13599 మందికి, పెద్ద పరిశ్రమల ద్వారా 5557 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ సపోర్ట్ చేస్తున్న ర్యాంపు కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృత స్థాయిలో చేపట్టాలన్నారు. దానికి సంబంధించిన వర్క్ షాపులు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలని

2 లో

రూ.1.70 కోట్లతో రోడ్డు వైండింగ్,డివైడర్ పనులకు శంకుస్థాపన..

రూ.74.50 లక్షలతో సీసీ కాలువ నిర్మాణ పనులు

పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలి :ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : పట్టణ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సెయింట్ పీటర్ స్కూల్ వరకు 1.70 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ డివైడ్ మరియు 74.50 లక్షల రూపాయలతో కోటారెడ్డి నగర్ వద్ద గల హీరో షోరూం వద్ద నుండి వాసవి నగర్ కల్వర్టు వరకు సి.సి కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అధికారులు పార్టీ నాయకులతో

2 లో

నిండుకుండలా సోమశిల, కండలేరు జలాశయాలు : మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టిఎంసిల నీరు నిల్వ ఉండడం ఒక నూతన అధ్యాయంఅనిమంత్రిఆనంరామనారాయణరెడ్డి అన్నారు. నెల్లూరు లోనిక్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై పాత్రికేయుల సమావేశం నిర్వహించిన మంత్రి ఆనం మాట్లాడుతూజిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు.సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లో సుమారు 90 నుంచి 100 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు ఉన్నాయి.దాదాపు ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు సత్యవేడు శ్రీకాళహస్తి జిల్లాలను కలుపుకొని దాదాపు ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం జరిగింది. సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్లు అందించినా ఇంకా మిగులు నీళ్లు ఉన్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు శ్రీకాళహస్తి కలిపి ఐదు లక్షల 24 వేల ఎకరాలకు రెండో పంటకు నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోదాదాపు నాలుగు లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్లు ఇవ్వడంజరుగుతుందిరెండో పంట చివరి దశకు వచ్చింది. ఇంకో 20,25 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయి. సోమశిల జలాశయంలో 59 టీఎంసీల నీళ్లు రెండో పంట చివరి దశకు వచ్చిన నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. తెలుగు గంగా రిజర్వాయర్లో 35 టీఎంసీల నీళ్లు జలాశంలో ఉన్నాయి. దాదాపు 90 నుంచి 94 టీఎంసీల నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి ఇది సమర్థవంతమైన పాలనకు నిదర్శనంఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని

2 లో

విభిన్న ప్రతి భావంతులకు కూడా మెరుగైన విద్య

2

నిండుకుండలా సోమశిల, కండలేరు జలాశయాలు : మంత్రి ఆనం

(మొదటి పేజీ తరువాయి)

ఆనం అన్నారు.రైతన్నలు కూడా ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకోవాలి గానిఅనవసరంగా వృధా చేయకుండా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.సముద్రంలోకి ఒక్క చుక్క నీరు కూడా వృధాగా పోకూడదని ప్రాజెక్ట్ లు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది ప్రభుత్వం.రైతన్న లు కేవలం ఒక్క వరి పంటే కాకుండా, రెండోపంటగా కమర్షియల్ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ వర్షాకాలంలో వచ్చే వర్షాల వల్ల ఈ రిజర్వాయర్లుఅన్ని సమృద్ధిగానీటిని నింపడానికి అధికారులు అన్నిఏర్పాట్లుచేస్తున్నారు.కృష్ణ,గోదావరి, పెన్నా నదుల అనుసంధానం చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. దాదాపు 84 వేలకోట్ల రూపాయల నదుల అనుసంధానానికి ఖర్చవుతుంది.సరిహద్దు రాష్ట్రాలతో కూడా నీటి ప్రాజెక్టుల విషయమై సీఎంచర్చిస్తున్నారు. భవిష్యత్ తరాలకు సమృద్ధిగా నీరు అందించాలని లక్ష్యమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం.అతి త్వరలోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరంపూర్తవుతుంది. త్వరలోనే బనకచర్ల ప్రాజెక్టు కూడా వినియోగంలోకి వస్తుంది.కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయడంజరిగింది. అన్నదాతలకుచివరిఆయకట్టు వరకు సమృద్ధిగా సాగునీటికి అందించి వారికి అన్ని విధాలఅండగా నిలబడటమే ప్రధాన లక్ష్యంగాతమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంతని మంత్రి ఆనంరామనారాయణరెడ్డితెలిపారు.

మరో విద్యుత్ ఉద్యమం : వామపక్ష నేతల హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

ఒకవేళ ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగితే, ప్రజలందరినీ చైతన్య పరచి, వామపక్షాల ఆధ్వర్యంలో కచ్చితంగా దీనిని అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యం. ఎల్. సి విఠపు బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్,సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీనాయకులుసి.ఎస్.సాగర్, ఐ. ఎఫ్. టి. యు నాయకులు కె. రాంబాబు, ఎస్. యు. సి. ఐ (కమ్యూనిస్టు) నాయకులు బసవరాజు,సి పిఐ నాయకులు విరామరాజు, జిల్లాసహాయ కార్యదర్శినందిపోగు రమణయ్య, నగర సహాయ కార్యదర్శిసిరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులుషానవా జ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుపిలీలామోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ కే వినోదమ్మ,నగర అధ్యక్షకార్యదర్శులు వనజ, సోఫియా, సాయి లత, రేవంత్, నాగేంద్ర, సిపియం జిల్లా నాయకులు మాదా ల వెంకటేశ్వర్లు,కత్తి శ్రీనివాసులు, జి. నాగేశ్వరరావు,రషీద్, సూర్యనారాయణ,మహిళా సంఘం నాయకులుమస్తాన్ బి,అరిగెలరమమ్మతదితరులుతో పాటువామపక్ష పార్టీలకు చెందిన పార్టీ ల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం వెంటనే స్మార్ట్ మీటర్లను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిజ్ఞ చేశారు తొలిత విఆర్ హైస్కూల్ మైదానం నుంచి ప్రదర్శనగా అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు రాలి నిర్వహించారు.

ప్రగతికి పురస్కారాలు

నెల్లూరు : జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పంచాయతీలు జాతీయస్థాయి పురస్కారాలు కైవసం చేసుకునేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఐక్యరాజ్యసమితి సూచనమేరకు సుస్థిర అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందుకు అనుగుణంగా పంచాయతీలకు కేంద్రం నిధులు ఇస్తోంది. వీటితో అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి ఆ ప్రకారం అడుగులు వేస్తున్నాయి. అభివృద్ధి విషయంలో పంచాయతీలు పోటీ పడేలా కసరత్తు ప్రారంభమైంది. గ్రామాల్లో జరిగే అభివృద్ధిని అనుసరించి మార్కులు వేస్తూ గ్రేడింగ్ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. తద్వారా అవార్డులను కైవసం చేసుకునేలా జడ్పీ, జిల్లా పంచాయతీ అధికారులు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నారు.

విభిన్న ప్రతిభావంతులకు కూడా మెరుగైన విద్య :ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు: విభిన్న ప్రతిభావంతుల కు కూడా మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు..కందుకూరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం ఉదయం ప్రభుత్వం వారు కందుకూరు నియోజకవర్గం లోని విభిన్న ప్రతిభావంతుల కొరకు మెడికల్ క్యాంపు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన కందుకూరు నియోజకవర్గంలో కందుకూరు, గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు మండల కేంద్రంలలో విభిన్న ప్రతిభావంతుల విద్య అభివృద్ధికి భవితా సెంటర్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు...విభిన్న ప్రతిభావంతుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని ఆదుకొని సమాజంలో వారంతట వారు బతుకుతెరువు పొందే విధంగా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు.గత ప్రభుత్వంలో విభిన్న ప్రతిభావంతులకు రూ.3000 పెన్షన్ అందించే వారని కానీ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వారి పెన్షన్ 6000 రూపాయలకు పెంచిందని తెలిపారు..యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ చదువుకొని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తుందని తెలిపారు.మన కందుకూరు నియోజకవర్గం లో మొత్తం 373 మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని వారికి ప్రతి వారం ఫిజియోథెరపీ డాక్టర్ చే పరీక్షలు చేయిస్తూ నిరంతరం వారికి ఐ ఈ ఆర్ టి టీచర్ల ద్వారా విద్యాబోధనను అందించడం జరుగుతుందని తెలిపారు..విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల కొరకు

ప్రభుత్వం డాక్టర్స్ ని పంపించి మన నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఏఎల్ఐఎంసీఓకంపెనీ వారికి అవసరమైన సిపి చైర్స్, వీల్ చైర్స్, హియరింగ్ హెడ్స్, బ్రెయిలీ కిట్, ట్రై సైకిల్స్ ను అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎంఈఓ శర్మ, కె సుబ్బారెడ్డి, నెల్లూరు జిల్లా సీఎమ్ఓ పెంచలయ్య, కోఆర్డినేటర్ ప్రసాదరావు, ఎమ్మార్వో లావణ్య ఎంపీడీవో రత్నజ్యోతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావుఇతర నాయకులు పాల్గొన్నారు

రూ.1.70 కోట్లతో రోడ్డు వైండింగ్,డివైడర్ పనులకు శంకుస్థాపన..

(మొదటి పేజీ తరువాయి)

కలిసి శంకుస్థాపన చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు వెడల్పు సెంట్రల్ డివైడ్ పనులకు శంకుస్థాపన చేయటం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణం అభివృద్ధి వైపుగా దూసుకెళ్తుందని తెలిపారు... శాసనసభ్యుడిగా నన్ను 28.08.2025, గురువారం కందుకూరు నియోజకవర్గం....పట్టణ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక కల్పనకు కృషి... 1.70 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వైండింగ్, సెంట్రల్ డివైడర్ పనులకు శంకుస్థాపన... 74.50 లక్షల రూపాయలతో సీసీ కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన... ప్రజలందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలి.... ఎమ్మెల్యే ఇంటూరి పట్టణ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు...కందుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సెయింట్ పీటర్ స్కూల్ వరకు 1.70 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ డివైడ్ మరియు 74.50 లక్షల రూపాయలతో కోటారెడ్డి నగర్ వద్ద గల హీరో షోరూం వద్ద నుండి వాసవి నగర్ కల్వర్టు వరకు సి.సి కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అధికారులు పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు ఈ రోడ్డు వెడల్పు సెంట్రల్ డివైడ్ పనులకు శంకుస్థాపన చేయటం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణం అభివృద్ధి వైపుగా దూసుకెళ్తుందని తెలిపారు... శాసనసభ్యుడిగా నన్ను గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందటానికి కృషి చేస్తానని తెలిపారు..కందుకూరు పట్టణ ప్రజల అవసరాల తగ్గట్లు నూతనంగా రోడ్ల వెడల్పు, డివైడర్, కాలువలు నిర్మాణం పనులు చేపడుతున్నందువలన ప్రజలందరూ సహకరించి పట్టణ అభివృద్ధికి తమ వంతు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు...ఎమ్మెల్యే హీరో మోటార్స్ షోరూమ్ మధ్య నుంచి నూతనంగా నిర్మిస్తున్న కాలువ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు...పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు..ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు పట్టణ ప్రజలు పార్టీ నాయకులు అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, మున్సిపల్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు , చదలవాడ కొండయ్య, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నజీర్, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, రావి వెంకటేశ్వర్లు, మహర్షి శ్రీను, షేక్ సలాం, షేక్ రూబీ, కల్లూరి శైలజ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మున్న, చనమాల శ్రీధర్, సుదర్శి శ్యామ్, షేక్ మూస, చుండి అక్కయ్య, , , గొంది నర్సింగరావు, కొత్తూరి వెంకట సుధాకర్, వడ్డెళ్ళ వెంకట్రావు అశ్విని సుధారాణి, కంసాని మయూరి, ఎస్తేరమ్మ మరియు అన్ని వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందటానికి కృషి చేస్తానని తెలిపారు. కలిసి పరిశీలించారు...పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

విద్యుత్తు కోతలను ముందుగా తెలపండి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్జ్ జాసన్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, ఉత్కర్ష అల్యూమినియం దాతునిగాలిమిటెడ్, క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఆర్సి ఎకోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీలు ఏర్పాటుకు సంబంధించి పురోగతిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైమ్మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో 124 దరఖాస్తులను ఫిజికల్ గా గ్రౌండ్ చేయడం జరిగిందని అదే విధంగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డుతరఫున 42దరఖాస్తులను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామును వేగవంతం చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయవలసిందిగా ఆయన సూచించారు.



ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ కూడా మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్. ఎం శివకుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు పావని, అనూష మరియు వంశీకృష్ణ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యమ అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం : వామపక్ష నాయకుల ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-కందుకూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం ఆనాడు వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాదు నగరంలో బషీర్బాగ్ వద్ద విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని జరిగిన పోరాటంలో ప్రభుత్వ దమనకాండకు బలి అయినా అమరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ప్రజల కోసం ప్రాణాన్ని త్యాగం చేసి అమరులయ్యారని వారి ఆశయాలను కొనసాగిస్తూ విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు పోరాటం కొనసాగిస్తామని గురువారం సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ప్రతిజ్ఞ చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా ప్రజల సమస్యలు మాత్రం మారవని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న సమయంలో ఒకలా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మరోలా వ్యవహరిస్తూ పాలక పక్షాలు ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. ఆనాడు బహిర్బాగ్ ఘటన సమయంలో అప్పటి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని ఆ సమయంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని పోరాటం జరిగిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు హయాంలోనే విద్యుత్ చార్జీలు మళ్ళీ పెంచి స్మార్ట్ మీటర్లతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగించడం సరికాదన్నారు. ప్రతిపక్ష సమయంలో టిడిపి నాయకులు విద్యుత్తు స్మార్ట్ మీటర్లను పెట్టరాదని పెడితే ప్రజలు తొలగించాలని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి స్మార్ట్ మీటర్లు పెట్టమని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు ప్రయత్నాలు చేయడం సరి కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలైన పాలన అందించడం లేదని, కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రభుత్వ మద్దతు పలుకుతూ ప్రజల నడ్డి విరిచేలా విద్యుత్ భారాన్ని మోపుతుందని వారు మండిపడ్డారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వ చర్యలను ఎల్లవేళలా వామపక్షాలు అడ్డుకుంటాయని, ప్రజల పక్షాన ఉద్యమం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సిపిఎం నాయకులు ఎస్ ఏ గౌస్, నాంచాల, సిపిఐ నాయకులు ఆనందమోహన్, నత్త రామారావు, నత్త రామారావు, దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, ఆదినారాయణ, కోటేశ్వరరావు, బాల బ్రహ్మాచారి, ఆరూరి చంద్ర, సిపిఎం నాయకులు రామ్మూర్తి, మాలకొండ రాయుడు, పద్మ, మల్లిక, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని కలిసిన మాజీ కో ఆప్షన్ సభ్యులు

విశాలాంధ్ర-మనుబోలు: నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మీద కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేసినా తర్వాత కోర్టు అన్ని కేసుల లోబెయిల్ ఇచ్చి రిలీజ్ చేశారు. నెల్లూరులోని ఆయన నివాసానికి వచ్చిన శుభ సందర్భంగా మాజీ మంత్రి కాకాణికి, కుమార్తె రాష్ట్ర రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజితా రెడ్డిని ముద్దమూడి గ్రామానికి చెందిన కోఆప్షన్ సభ్యులుఎస్ కే నాగూరు, వైసీపీ నాయకులు కసుమూరు పెంచలయ్య, పూల బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 2029 ఎలక్షన్లలో కాకాణిని సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది ,జగనన్న సారాధ్యంలో ఉపముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించాలని మీరు చేసే ప్రతి కార్యక్రమం ఆ వినాయకుడు ఆశీస్సులతో విజయం చేకూరాలని వినాయక చవితి పండుగ రోజున మీరందరూ ఆనందంగా గడపాలని మనసారా కోరుకున్నారు.

వీధి లైట్లను మరమ్మతులు : సర్పంచ్ అమరేశ్వరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెంలో వీధి లైట్లు మరమ్మతులకు గురి కావడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి గురువారం మరమ్మతులు గురైన వీధి లైట్లను సిబ్బందిచే మరమ్మతులు చేపించారు. అవసరమైన చోట కొత్త వీధిదీపాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమరేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చింతలపూడి రవీంద్ర,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అనుమోలు సుబ్బారావుపాల్గొన్నారు.

పంటసాగులో మెళుకువలను పాటించండి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని శ్యామీరపాలెం రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి గురువారం నిర్వహించారు.గ్రామంలో సాగవుతున్న పంటలలో అనుసరించాల్సిన మెళుకువలు, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ పొలాలను పంట వేసిన వేయనున్న ఈ పంటలో నమోదు చేసుకోవాలని కోరారు. వ్యవసాయ యంత్రాల సర్వేలో రైతులు తమ దగ్గర ఉన్న ట్రాక్టర్ గొర్రు నాగళ్లు ఇతర యంత్రాలను వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని తెలియచేసారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌కి గురైన యువకుడికి రూ.5,000 ఆర్థిక సహాయం : సలాం

విశాలాంధ్ర-కందుకూరు: సింగరాయకొండలో దుర్గారావు అనే వ్యక్తి చీమకుర్తి దగ్గర కర్ర పని కోసం వెళ్లే నిమిత్తం ఒకరోజు వేకువజామున వెళ్లే క్రమంలో పొలాలలో పందులు రాకుండా అడ్డుగా వేసే కరెంటు షాక్ పొరపాటున తగలడం వలన శరీరంలో కొన్ని భాగాలకి తగిలి జీవచ్ఛముల మారిపోయాడు. చికిత్స నిమిత్తం, కుటుంబ పోషణ నిమిత్తం తన ఆర్థిక పరిస్థితి బాగా లేక కందుకూరు ఐఎఫ్సి ఫౌండేషన్ వారిని సంప్రదించారు. కందుకూరు పట్టణంలో మొబైల్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న స్నేహశీలి,మృదుస్వభావి సలాం భాయ్ నేనున్నానంటూ ముందుకు వచ్చారు. దుర్గరావు కుటుంబానికి అండగా రూ.5000 ఆర్థిక సహాయం ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్‌కి అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సలాంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-కావలి : తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాలన్నీ తెలుగులోనే నిర్వహించాలన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు : మండలంలో వినాయక చవితిని పురస్కరించుకుని పలుచోట్ల పలు గ్రామాలలో విగ్రహాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజా కార్యక్రమాలు అలాగే పలు విగ్రహాల వద్ద నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ముద్దుమూడి గ్రామం అరుంధతివాడలో లంక వెంకయ్య లంక బాలాజీ సొంత నిధులతో వినాయక విగ్రహాన్ని గ్రామ కమిటీకి, గ్రామస్తులకు ఇచ్చారు. లంకా బ్రదర్స్, గణేష్ ఉత్సవ కమిటీ, ముద్దుమూడీ యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏడుకొండలు లంక మస్తానయ్య భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు: రవితేజ, కళ్యాణి ,అశోక్, తాటిపర్తి శీను, గంపాల సుబ్బయ్య, అలుపూరు పెంచల ప్రసాద్, కసుమూరు శ్రీనివాసులు, తాడిపత్రి బ్రహ్మయ్య, తాటిపర్తి హేమంత్, గ్రామ పెద్దలు అల్లూరు పెంచలయ్య, లంక రమణయ్య ,వెల్తున్న నాగరాజు, గంపల మస్తానయ్య, బిరుదులు మస్తానయ్య, కసుమూరు పెంచలయ్య, గంపాల సీనయ్య, తాడిపర్తి రమణయ్య, పూజారి అలుపూరు కిష్టయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పంచెకట్టు వేడుకలో కావలి ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణానికి చెందిన డాక్టర్ చీదేళ్ల రవికాంత్ - డాక్టర్ హరిత దంపతుల కుమారుడు వెంకట సాయి కిన్షక్ దేవ్, చీదెళ్ల సురేష్ - అనూష దంపతుల కుమారుడు వెంకట సాయి వేదాన్ష్ పంచెకట్టు వేడుక కార్యక్రమం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో జరిగింది.. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, తటవర్తి వాసు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, మస్తాన్ రెడ్డి, తిరివీధి ప్రసాద్, బొంతా శ్రీను, తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర -ముత్తుకూరు : మండలంలో వినాయక చవితిని పురస్కరించుకుని పలుచోట్ల పలు గ్రామాలలో విగ్రహాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. పలు విగ్రహాల వద్ద నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా నారికేల్లపల్లి గ్రామం అరుంధతి వాడలో బిజెపి మండల అధ్యక్షులు సంపత్ కుమార్ ప్రత్యేక పూజలు ఈ కార్యక్రమంలోకార్యకర్తలు రమణమ్మ, బాలకృష్ణ, శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ లోకేష్ రెడ్డి,కో కన్వీనర్ వెంకట సాయి రెడ్డి, విజయసాగర్ పాల్గొన్నారు.

నెల్లూరు ఏఎంసి డైరెక్టర్‌గా కుప్పా ప్రసన్న

విశాలాంధ్ర-నెల్లూరుటౌన్ : నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. బిజెపి, జనసేన పార్టీలకు కూడా కార్యవర్గంలో స్థానం కల్పించారు. నగరం లోని కొండాయపాలెం గేట్ ప్రాంతానికి చెందిన బిజెపి నేత కుప్పా ప్రసన్నకు నెల్లూరు ఏఎంసి డైరెక్టర్ గా అవకాశం కలిపించారు. ఈ నేపథ్యంలో గురువారం జనసేనకు చెందిన పలువురు నాయకులు పెద్దిశెట్టి కిరణ్, పూసల లక్ష్మీ మల్లేశ్వరరావు, గునసాని శ్రీనివాసులు, మాలే పవన్ కుమార్ తదితరులు ఆమెను కలిసి అభినందించారు. మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

డ్రైనేజ్ ను పరిశీలించిన కావలి మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-కావలి : స్థానిక వైకుంఠపురంలోని అన్నపుగుంటను పరిశీలించి జనతా పేట నుండి వచ్చు డ్రైనేజీ వాటరు అన్నపుగుంటకు తరలించు మార్గంలో మెష్ ను ఏర్పాటు చేయడం వలన వ్యర్థాలన్ని ఆ మెష్ వద్ద పేర్కొని మురుగు నీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున అక్కడ ఉన్నటువంటి మెష్ ను తొలగించి అండర్ డ్రైనేజీ పాస్ వద్ద మెష్ ను ఏర్పాటు చేసి పేర్కొనటువంటి వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ వాటరు పారుదలకు ఎటువంటి అంతరాయము కలుగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అక్షరాంధ్ర వాలంటీర్స్‌కు శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఉల్లాస్ అక్షరాంధ్ర వాలంటీర్స్ ట్రైనింగ్ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగమణి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా టిఓటి రజనీకాంత్ వాలంటీర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని దానిని అమలు చేయాలంటే కిందిస్థాయిలో వాలంటీర్స్, ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు సహాయ సహకారాలు అవసరమని తెలిపారు. అందులో బాగుందని ప్రస్తుతం వాలంటీర్లను నిరీక్షణకు చదువు చెప్పేందుకై నియమించడం జరిగిందన్నారు. అలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం నిర్మల, ఎన్ఆర్ఈజీఎస్ ఈసి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం

విశాలాంధ్ర-జలదంకి : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం నాయకులు టీ మాల్యాద్రి పిలుపునిచ్చారు. గురువారం జలదంకి లోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఆగస్ట్ 28 తేదీ 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షాహిద్ చౌక్ (బషీర్బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ, వారిని స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన విద్యుత్ అమరవీరులకు జోహార్లు అర్పించారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ,ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు ,పెంచిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కన్వీనర్ గడ్డం మాలాద్రి, రావి మాల్యాద్రి, ఆంథోని బాబు, బత్తల నరసింహ పాల్గొన్నారు.

29, 30 తేదీలలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ముత్తుకూరు 33/11 కె.వి సబ్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేయుచున్న 11 కె.వి ఫీడర్ బ్రేకర్ పనుల కొరకు మండలంలోని ముత్తుకూరు, మల్లూరు, పాటూరు వారి కండ్రిగ, మామిడిపూడి, చలివేంద్రం, బలిజ పాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఈనెల 29, 30 తేదీలలో కొన్ని గంటలపాటుఈ బ్రేకర్ చేసేసమయంలో కొంత విద్యుత్ సరఫరా కారం కలుగుతుందని కావున వినియోగదారులకు ముం దుగా తెలియజేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ అక్బర్ బాషా గురువారం తెలిపారు. ఈ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వల్ల మండలంలో నిరంతర విద్యుత్ అంతరాయం లేకుండా అందజేయడం జరుగుతుందని భవిష్యత్తులో విజయదారులకు ఎలాంటి ఇబ్బందులు విద్యుత్ సరఫరాల ఉండబోవని ఆయన తెలిపారు. జరుగుచున్నవి. కావున రెండు రోజుల పాటు జరిగే విద్యుత్తు అంతరాయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు చెక్ : ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు చెక్ పెట్టవచ్చని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలంలోని తన స్వగ్రామమైన బడేవారిపాలెం గ్రామంలో గురువారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా స్వయంగా కలవచ్చని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. అందులో భాగంగా పేదలకు అన్ని అవసరాలకు ఉపయోగపడే విధంగా రైస్ కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ ఉండే స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించింది అన్నారు.కార్డుదారుల బయోమెట్రిక్ ఓటిపి ద్వారా కార్డు పొందవచ్చునని అన్నారు. ఇప్పుటి వరకు రైస్ కార్డులో ఆ కుటుంబానికి చెందిన సభ్యులందరి ఫోటో ఉండేదని ఇప్పుడు ఆస్థానంలో కుటుంబ యజమాని ఫోటో ఉంటుందని ఇతర కుటుంబ సభ్యుల పేర్లు మాత్రమే నమోదు చేస్తారని తెలిపారు.గతంలో రేషన్ కార్డు పై అధికారంలో ఉండే సీఎం ఫోటోలు ఉండేవని స్మార్ట్ కార్డులో ప్రభుత్వ చిహ్నం మాత్రమే ఉంటుందన్నారు ప్రస్తుతం ఇవ్వనున్న స్మార్ట్ కార్డులు బ్యాంక్ డెబిట్ కార్డులు తరహాలో ఉన్నాయన్నారు .ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నయీం అహ్మద్, ఎస్ ఐ మరిడి నాయుడు, సచివాలయం సిబ్బంది వలేటి వారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సింహాద్రి, పార్టీ నాయకులు పొడపాటి నరసింహం ఇంటూరి శంకరయ్య, కృష్ణ, గురజాల బెంజిమెన్, వలేటి లక్ష్మీనరసింహం, గుత్తా మహేశ్వర రావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-కావలి :ఆగస్టు-28-2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహిద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అశువులు బాసిన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి లకు వామపక్ష పార్టీల కార్య కర్తలు ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం త్రూణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మీకు మా విప్లవ జోహార్లు మీ త్యాగాలను వృధా కానివ్వమన్నారు. మోడీ ప్రధాని అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్తు చార్జీలు, ట్రూ ఆప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నేతలు దమ్ము దర్గా బాబు, శ్రీ విముక్తి సంఘటన నేతలు యల్. శ్యామల సిపిఎం నేతలు వై కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, సిపిఐ నేతలు పి. బోస్, వెంకటేశ్వర్లు, మాజీ ఉపాధ్యాయ నేతలు గురునాథ శర్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వినాయక చవితి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : శ్రీ వినాయక చవితి పండుగ ఉత్సవాలు నగర వ్యాప్తంగా కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. పురవీధులలోని కూడళ్ళలో శ్రీ విఘ్నేశ్వరస్వామి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో, వివిధ దేవతామూర్తులను పోలిన అవతారాలతో గణనాధుని విగ్రహాల ప్రతిమలను ఏర్పాటు చేశారు. అబ్బుంపరిచేలా కోటమిట్ట (శ్రీకృష్ణదేవరాయ సెంటర్)లో నవగ్రహాల నడుమ గణనాథుడు, శేష వాహనంపై, మూషికంపై, వినాయకస్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు.స్టోన్ హౌస్ పేట, బాలాజీ నగర్, ఎన్టీఆర్ నగర్, ఆత్మకూరు బస్టాండ్ కూడలి, కనకమహాల్ సెంటర్, గాంధీ బొమ్మ, ఆర్టీసీ బస్టాండ్, వేదాయపాలెం, అయ్యప్ప గుడి, పొదలకూరు రోడ్డు, మూలపేట, కోటమిట్ట, కుక్కలగుంట, ములముడి బస్టాండ్, చిన్న బజార్, పెద్ద బజార్ తదితర కూడళ్ళలో గణేశుని విగ్రహాలతో పాటు, విద్యుత్ దీపాలంకరణ కన్నుల పండువగా ఏర్పాటు చేశారు. మండపాలలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి విగ్రహాలను, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కుటుంబ సమేతంగా దర్శించి, ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

టేకు చెట్లు అక్రమంగా నరికి అమ్మేశారు.?..సీఎం, డిప్యూటీ సీఎంలకు ఫిర్యాదు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలో అధికార పార్టీ కార్యకర్తల అక్రమ వ్యవహారంపై బిజెపి రాష్ట్ర నాయకురాలు సీఎం, డిప్యూటీ సీఎంలకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పొదలకూరు మండలం మరువూరులో బిజెపి రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి కుటుంబానికి సుమారు 20 ఎకరాలు పైన భూమి ఉంది. ఆ భూమిలో సుమారు 30 సంవత్సరాల వయసు ఉన్న 100కు పైగా టేకు చెట్లు ఉన్నాయి. ఈ చెట్లను ఇటీవల

గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నరికి తరలించుకు వెళ్లారు. ఆమె కుటుంబ సభ్యులు తమ వ్యవసాయ భూమిని చూసేందుకు వెళ్లడంతో అక్కడ టేకు చెట్లు లేవు. నరికేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సుమారు 100 చెట్లకు పైగా నరికి తరలించుకు వెళ్లారని తెలుస్తోంది.

అధికార పార్టీ నేతలపై అనుమానం

ఆ ప్రాంతంలో అధికార పార్టీ నాయకులు ఈ పని చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోలీసులకు మాత్రమే ఫిర్యాదు చేయాలని బిజెపి నేతపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. అయితే బిజెపి నాయకురాలు కందికట్ల రాజేశ్వరి అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా సీఎం, డిప్యూటీ సీఎంలకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు.

ఇంటి ముందు పార్క్ చేసిన

కార్లను తగలబెట్టిన దుండగులు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని తూర్పు సాలిపాలెంలో ఓ ఇంటి బయట పార్కింగ్ చేసి ఉన్న మూడు కార్ల ను గుర్తు తెలియని దుండగులు తగలపెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది.దీనిలో ఒక కారు(ఏ పి 39ఎఫ్ యు 6464) సగ భాగం.. కాలిపోయింది.మరొ రెండు కార్ల ను (ఏ పి 27ఏ ఆర్ 2909), ఏ పి 13 క్యూ 3398)కూడా తగలపెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది.కార్ల పక్కనే అగ్గిపుల్లలు కూడా పడి ఉన్నాయి. బాధితుడు నరేష్ వివరాల మేరకు.. గురువారం వేకువ జామున 3.30 సమయంలో ఏదో శబ్దం వినిపించడంతో బయటకి వచ్చి చూడగా... కార్లలో మంటలు రావడంతో నీళ్ళు చల్లి మంటలు అర్పినట్లు తెలిపారు. నరేష్ కారు సగ భాగం కాలిపోయినట్లు కారుకి ఇన్సూరెన్స్ కూడా ఇటీవలే పూర్తినైనట్లు తెలిపారు.పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమాచారం తెలుసుకున్న ఎస్సై శివ నాగ రాజు విచారణ చేపట్టారు.

అందరికీ వినాయకుని ఆశీస్సులు - కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం పలు ఆలయాల్లో, వినాయక విగ్రహాల వద్ద జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కావలి పట్టణం వాయునందన ప్రెస్ వీధిలోని కమల గణపతి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి పట్టణంలోని అన్నపూర్ణ క్లాత్ మార్కెట్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. కావలి పట్టణం బృందావనం కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. స్వామి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భగత్ సింగ్ కమిటీ ఆధ్వ ర్యంలో కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణనాదుడిని ఎమ్మెల్యే దర్శించు కున్నారు. కావలి పట్టణం పాతూరు శివాలయంలోని వినాయకుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. శివాలయంలోని భ్రమ రాంబికా సమేత మల్లికార్జున స్వామిని దర్శించు కున్నారు.

దళిత బడుగు బలహీన వర్గాల స్నేహశీలి కట్టా

విశాలాంధ్ర-కందుకూరు : బహుజ నోద్యమ నేత కట్టా. వెంకట నారా యణ 11వ వర్ధంతి అంబేద్కర్ అథ్లెటిక్ అండ్ డ్రెమటిక్ అసోసియేషన్ జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, ధమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందుకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గేరా. చిరంజీవి, రావులకొల్లు. బ్రహ్మానందం, గాండ్ల.హరి ప్రసాద్, కళ్ళగుంట. మోహన్ రావు, డి.సి.హెచ్ మాల కొండయ్య, శ్రీరామ. మాల కొండయ్య,షేక్. ఆషిఫ్ ఉద్దీన్,గంటెనపల్లి. సూర్య నారాయణ, రేణమాల.అయ్యన్న చనమాల.బ్రహ్మయ్య, కందిపాటి. కృష్ణారావు, ముప్పవరపు.కిషోర్, చనమాల. కోటేశ్వరరావు జె.నరసింహ, శివసాగర్, వెంకట గిరిరావు, పొనుగోటి ప్రభాకర్ పాల్గొన్నారు.